"దేశంలో పిల్లల కేమున్నా కొరతా... పెంచుకోడానికి పిల్లలే దొరకలేదా?... రామారావు తీరు మరీ చోద్యంగా ఉంది." అని బంధువులు అతని పరోక్షంలో అతన్ని తీసి పారేయడం ఈ మధ్యనే మొదలయింది.

వాళ్లలా అనుకొంటున్నారని రామారావుకీ తెలిసింది. నవ్వుకున్నాడు.

చుట్టాలకి చోద్యంగా ఉన్నంత మాత్రాన తన తీరు మార్చుకోడానికి రామారావు ఇష్టపడలేదు.

ఫలితంగా ఏడాది తిరిగేసరికి పెద్దాసుపత్రి మంచంమీద తేలాడు మనిషి.

"మీరు పూర్తిగా అలవాట్లు మార్చుకోవాలి. బ్రతికి ఉండాలని మీరు కోరుకుంటే కనక లిక్కరు పూర్తిగా మానెయ్యాలి" అన్నాడు డాక్టరు.

"ఏం రాసావురా" అంటూ డాక్టరు కాలరు పట్టుకున్నంత పని చేసాడు రామారావు. నీకు వైద్యం చేతనైతే చెయ్యి. లేకపోతే మానెయ్యి. ఉచిత సలహాలు పారేకు. అన్నీ మేం మానేస్తే మీ డాక్టర్లెందుకురా బోడి. సిగరెట్లు కాల్చక, మందుకొట్టక, వక్కపొడి నములక బతికేదెలాగ రావోరేయ్. అయినా కానీ వెధవ నీతులు చెప్తొచ్చావ్. రోజో డెక్కన్ క్లబ్బులో సాయంత్రాలు నిన్ను చూళ్ళేదనుకున్నావా? నీ బ్రాండు ఏమిటో కూడా చెప్తానురేయ్!" అంటూ రామారావు సంధి ప్రేలాపన లంకించుకుంటే కుర్రడాక్టరు కుదేలైపోయి "అబ్బే ఏమీ అనుకోకండి... మీకంత ఇదయితే అదిమానకండి. నాకేంనష్టం? .. నష్టమూ కష్టమూ అంతా రేపు మీ పిల్లలదే.." అని వాగేసి కొంప మీదకి తెచ్చుకొన్నాడు.

పిల్లల "ఊసెత్తగానే రామారావు తాండవుడైపోయాడు.

"నాజబ్బేమిటో నీకసలు తెలిసే డిస్తేకదా! గుండెజబ్బు అనుకుంటున్నావు. నాజబ్బు గుండెక్కాదురా నన్నానీ. వ్యాదాయానికి. బాటిల్‌తోబాటు మింగవంటే బిళ్లలు మింగుతాను. రాసెయ్యి." అని కుర్రడాక్టరు మీదరంకెలు వేసాడు రామారావు.

కుర్రడాక్టరు చాలాసేపు నోటమాట రానట్టు నిలబడిపోయి "అలాంటి బిళ్లలేమీ ఇంకా కనిపెట్టలేదుట శాస్త్రజ్ఞులు" అనేసి అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

డాక్టర్లమీద కోపం సెడెటివ్‌లతో



తిరుక్కుని వారం తరవాత డిశ్చార్జి అయ్యాడు రామారావు.

తిన్నగా వెళ్లాడు. షేవ్ ఉన్న క్లబ్బులన్నీ చూసేసి క్లబ్బుల మునివేళ్లక ఓజనతా బార్‌లో సెటిలయ్యాడు. అప్పటికి పదిరౌండ్‌లు పూర్తయ్యాయి. ఎదురుగుండా తమ్ముడు రామకృష్ణ నించుని ఉన్నాడు.

"వదిన నిన్ను ఉన్నట్టుండి తీసుకురమ్మని పంపించింది" అన్నాడు రామకృష్ణ.

"తీసుకెడుదుగాని. నానిగాడి బర్త్‌డే కదా. రెండు జతల బట్టలు, బొమ్మలూ అవీ కొందామని చూస్తున్నాను" అన్నాడు రామారావు.

"నానిగాడి బర్త్‌డే అయిపోయి పదిరోజులయ్యింది. ఇంకా ఏడాదిపైగా ముందిలే. కొందరుగాని తొందరేమొచ్చింది? ఈ పూటకిక తిరుగుడు చాలించి ఇంటికొస్తే వదిన సంతోషిస్తుంది" అన్నాడు రామకృష్ణ.

"నాన్సెన్స్. నానిగాడి బర్త్‌డేకి నేను బట్టలు కొంటాను. ఎప్పుడు బర్త్‌డే ఒస్తే అప్పుడు తొడుగు. ఒద్దన్డానికి నువ్వెవడివిరా ఫూల్.."

రామారావు రాత్రి కైద్దెక్కేదాక తాగి తాగి ఏఆటో వాణ్ణో బతిమాలి పందరూపాయలనోటిచ్చి తమ్ముడి ఇళ్లకి వెళ్లి నిద్రపోతున్న పిల్లకాయల్ని బలవంతంగా లేపుతాడు. వాళ్లు మొర్రో అని ఏడుస్తున్నా పట్టించుకోకుండా "గుర్రం ఆట ఆడదాంరా ఒరేయ్. నామీద ఎక్కండ్రా సవారీ చెయ్యండ్రాబాబూ. ఇదిగో నీకు బిస్కెట్ ప్యాకెట్టు. ఇదిగో నేనే నీకు రేపు పండక్కి పట్టుపరికిణీ". అంటు వాళ్లని కౌగిలించి ముద్దులు పెట్టుకుంటాడు. వాళ్ల చిమిడి ముక్కుల్ని చొక్కాతో తుడిచి తెచ్చిన పదార్థాలన్నీ తినమంటాడు. అర్ధరాత్రివేళ అంకమ్మ శివాలని అర్ధరాత్రిపూట. గోల్కొండకోట చూపిస్తా పిల్లల్ని తనతో సంపించమంటాడు.

ఆ పూట కూడా అంతే చేసాడు.

రామకృష్ణ ఒద్దురా అన్నయ్యా అని మొత్తుకుంటున్నా వినకుండా నానిగాడికి బట్టలంటూ ఆటోలో బయల్దేరదీశాడు మరోసారి ఉన్న ఓషాపుతెరిపించి నాలుగొందలు బిల్లు చేశాడు. బతుకు జీవుడా ఇక కొంపకి బయల్దేరదాం అని రామకృష్ణ అనుకున్నదంతా వట్టిదే అయింది. నానిగాడికి మూడొందల బంగినిపల్లి మామిడిపళ్ళు కొనాలనుందన్నాడు రామారావు ఆవేళ. "చచ్చాను" అని గట్టిగానే అరిచేసాడు రామకృష్ణ.

"కాలం కాని కాలం ఇది. ఇప్పుడు మామిడిపళ్లేమిటి?" అని కూలబడి పోయాడు.

"మామిడిపళ్లకి కాలం ఏమిట్రా ఫూల్! అవేమన్నా అరిటిపళ్లా వేసవిలో తప్ప ఉండవనుకోడానికి? దిల్‌సుఖ్‌నగర్ అవతల కొత్తగా పెట్టాడు చూడు పళ్లమార్కెట్టు. అక్కడ చూసాను. అన్నీ మామిడిపళ్లే" అని రామారావు ప్రకటన.

"అవును చూసావు. కాని ఎప్పుడు? క్రిందటి వేసవిలో..!" రామకృష్ణ నిరసన.

"అప్పుడు పచ్చివి చూసాను. ఇప్పుడు పండిఉంటాయి" రామారావు వివరణ.

"ఒద్దురా అన్నయ్యా! ఇంతరాత్రిపూట అంత దూరం వెళ్లలేని మామిడిపళ్లు ఎలాకొంటాం. ఇదిగో ఇక్కడ అరటిపళ్లున్నాయి. కాని మూడొందలున్నాయో లేవోమరి. అయినా అన్ని పళ్లు నానిగాడు ఎలా తింటాడు?"

"తినకపోతే అబ్బిగాళ్లు పారేస్తాడురా! నీకెందుకదంతా? అయినా ఇలాగేనా పిల్లల్ని పెంచడం. ప్రతిదీ ఒద్దంటావు. వట్టి ఫూల్‌లా వున్నావు ఫూల్!"

ఆరాత్రి పూట ఆదిల్‌సుఖ్‌నగర్ దాకా అక్కడికి వెళ్లక తప్పలేదు. ఆటోలో రామకృష్ణ నిద్రపోయాడు. రామారావు జేబులోంచి ఒకనిప్ తీసి ఇన్ని బ్రాందీ చుక్కలు తమ్ముడు ముఖంమీద చిలకరించి చూసాడు. లాభం లేకపోయింది. "ఎప్పుడూ రాత్రిళ్లు నిద్రపోతాడు. పిల్లల్ని కనడం ఎలా తటస్థ పడిందో ఈఫూల్‌కి" అని ఆశ్చర్యపోయాడు రామారావు.

పళ్లమార్కెట్టు అంటూ ఏమీ కనపడలేదు గానీ ఆరాత్రిపూట కొబ్బరికాయలబండి ఎదురొచ్చింది. బండివాణ్ని బతిమాలి రెండువందల రూపాయలిచ్చి ఓడజను 'కొబ్బరిపళ్లు' ఆటోలో వేయించాడు రామారావు. దివ్యంగా ఉంది.

ఇప్పుడు తమ్ముడింటికి వెళ్ళి నానిగాణ్ణి నిద్రలేపాలి. మరదల్ని కూడా నిద్రలేపేసి నానిగాడికి కొత్తబట్టలు తొడిగించాలి. కనీసం రెండన్నా 'కొబ్బరిపళ్ళు' వాడిచేత తినిపించాలి. అదీ ప్రణాళిక. అప్పుడు చేతిగడియారంలో ఒంటిగంటయ్యింది.

ఆటోవాడు వినుక్కుంటూ విజయనగర్ కాలనీకి తిరుగు ప్రయాణమయ్యాడు.

ఆటో ఆగింది ఇంటిముందు.

ఎప్పుడు నిద్రలేచాడోగాని

# పసివాడు

## పురాణం శ్రీనివాస శాస్త్రి కథ

రామకృష్ణ దిగబోతున్న రామారావుని 'ఆగన్నాయ్యా ఆగు' అన్నాడు.

"ఏమిట్రా ఆగేది. వెళ్లు వెళ్లి నానిగాణ్ణి నిద్రలేపు. ఆటోవాణ్ణి పంపి వొస్తాలే." అంటూ కొబ్బరికాయలు దింపడానికి తూలుతూ ఉపక్రమించాడు రామారావు.

నువ్వు నీ ఇంటికిపదన్నాయ్యా! అవన్నీ ఇప్పుడు దించకు." రామకృష్ణ విసుక్కున్నాడు.

"ఏమిట్రా ఫూల్! వుంచుదు నానిగాణ్ణి చూసి వెంటనే నడుచుకుంటూ నేను వెడతాలే ఇంటికి. నువ్వు నన్నేమీ దిగబెట్టనక్కరలేదు."

"వీల్లేదు" అని అరిచాడు రామకృష్ణ. రామారావు చేతిలో సు జారిపడి ,పగిలినట్లు చూసాడు."ఏమిట్రా నీఅన్నయ్యని. పెద్దవాళ్లమీద ఫూల్లా లా అరుస్తావేమిట్రా ఫూల్" అని ఆటో దిగి నిలబడిపోయాడు తూగుతూ.

"పెద్దవాడివి కదా అని గౌరవిస్తూంటే ఫూల్ గీల్ అంటూ ఏంటి నీపెద్దరకం. పిల్లలమీద ప్రేమంటూ మమ్మల్ని చంపుకు తింటునావ్. ఇంతరాత్రిపూట నానిగాణ్ణి నిద్రలేపడానికి వీల్లేదు."

"ఒరేయ్ తమ్ముడూ! ఏమిట్రా అది. ఒక్క ముద్దు పెట్టుకొని వెళ్లిపోతాన్రా నానిగాణ్ణి!"

"అయామ్‌సారీ! వీలుపడదు"

"ఏరా! ఎందుకురా! నేనేం పాపం చేసాన్రా? బాబొరే తమ్ముడూ రామకృష్ణా, చెప్పరా"

"వేల్లేదూ వీల్లేదూ వీల్లేదు! నీప్రేమని నా పిల్లలు భరించలేకపోతున్నారు. మొన్నరాత్రి ఇలాగే వచ్చి పాపని ముద్దులతో నలిపేసావు. దానికి జ్వరం పట్టుకుంది." కాలనీలో కొన్ని తలుపులు తెరుచుకున్నాయ్" చుట్టూ జనం పోగవటం ప్రారంభమయ్యింది.

హఠాత్తుగా రామకృష్ణకి చెప్పలేని చిన్నతనంగా తోచి ఆటోలోంచి కొబ్బరికాయలు, తీసి విసిరేసాడు. రామారావు చేతిలోంచి బట్టల ప్యాకెట్టులాగి పక్కనే ఉన్న చెత్తకుండీలోకి విసిరేసాడు.

"నానిగాడికి రేపు పరీక్ష. తెల్లారకట్ట లేచి చదివిస్తుంది నీమరదలు. ఈ రాత్రివేళ వాణ్ణి నువ్వు చూడ్డం పడదు. అర్థం అయిందా?" అని వెళ్లిపోయాడు ఇంట్లోకి. అర్జంటుగా ఇప్పుడు అర్థం చేసుకోడం తెలీనట్లు చూసాడు రామారావు.

"అవున్రా. పిల్లలంటే నాకు ప్రేమ. అంతమాత్రం చేత వాళ్లని ప్రేమతో నలిపెయ్యకూడదనీ, జాగ్రత్తగా ముద్దులు పెట్టుకోవాలనీ, నిద్రలేపకూడదనీ, పెంచడం నేర్చుకోవాలనీ నాకేం తెలుసురా. పరీక్షకి చదివించుకోరా నీకొడుకుని. ఒరేయ్ పరీక్షకి బాగా చదివించుకో. నాకొద్దురా ఆ చందమామలు. పెంచడం తెలియక చంపుకుంటానేమో ఒద్దురా ఒరేయ్" అంటూ రామారావు తూలిపడిపోబోతే నలుగురూ పట్టుకుని ఆటోలోకి చేర్చారు.

* * * * *

మరోవారం రోజుల తరువాత

పెద్దాసుపత్రిలో

మీరు డ్రింకింగ్ మానెయ్యాలని డాక్టర్లందరూ చెప్పారు రామారావుకి.

ఎవరి పిల్లాడ్నయినా దత్త తీసుకోమని బంధువులందరూ పోరాడారు రామారావుని.

జవాబులేదు! ☆

## ఇది నిజం

చీలిపోయే దారుల్లో
ఒక్క క్షణమే
కలుసుకున్నాం - అప్పుడు.
విషాదపు సరిహద్దుల్లో
కూలిపోయే జ్ఞాపకాల
గూళ్ళు కట్టుకుంటున్నాం - ఇప్పుడు.
రేపు....
ఈ కాలం ఇటే -
మనం వేసిన కన్నీటి బాటమ్మటే
కర్కశంగా వస్తుంది.
ఈ జ్ఞాపకాలూ కూలిపోతాయ్
ఈ కన్నీళ్ళూ చెదిరిపోతాయ్-
నువ్వూ నేనూ
తెగిన గాలి పటాల్లా
చెరోదిక్కుకీ ఎగిరి పోతాం.
కానీ ఎప్పుడైనా
నీలాకాశంలో దారం తెగిన ఓ గాలి పటం
దిక్కు తోచక కొట్టుకుంటోన్నపుడు
ఓ హృదయం మళ్ళీ పగుల్తుంది.
ఓ కన్నీటి బొట్టు చప్పుడవ్వకుండా
రాలి చిట్లిపోతుంది.

శాఫో

